కర్నూలు | నంద్యాల
వార్త
27 మే 2025 మంగళవారం పేజీలు 4

## జూన్5న బనగానపల్లెలో నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**–జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**




నంద్యాల, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపాధి అవకాశాల కోసం యువతజాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కారవేదిక కార్యక్రమం అనంతరం జాబ్‌మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంతరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మూడు జాబ్‌మేళాలు నిర్వహించామన్నారు. తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందారన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువకు కల్పిస్తామన్నారు. జూన్‌నెల 5న బనగానపల్లె నియోజకవర్గంలోని కెజిఆర్ డిగ్రీకళాశాల ఆవరణంలో మెగాజాబ్‌మేళా నిర్వహిస్తున్నారన్నారు. ఈ జాబ్‌మేళాకు 15ప్రైవేటు కంపెనీల యూనిచార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తదితర కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్‌మేళాలో పదవతరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బిటెక్(మోనికల్)బిడి/ఎం.ఫార్మసి పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులనానరు. వివరములకు 8688651650, 9705998056, నెంబర్లకు సంప్రదించాలని కలెక్టరు సూచించారు.

## రక్తపోటు ఆధునిక జీవనశైలిలో ఒక పెద్ద నిశ్శబ్ద ఆరోగ్యసమస్య

**కర్నూలు హాస్పిటల్, మే 26, ప్రభాతవార్త:**

వెల్నెస్ క్లినిక్‌లో రక్తపోటు (బీపీ)పై హెల్త్ టాక్. రక్తపోటు ఆధునిక జీవనశైలిలో ఒక పెద ్ద నిశ్వబ్ద ఆరోగ్య సమస్య ప్రతిరోజు కొన్ని అడుగులు మీ ఆరోగ్యానికి ఎంతో మేలు. రక్తపోటు అన్నది ఆధునిక జీవనశైలిలో అనేక మందిని ప్రబావితం చేస్తున్న ఒక పెద్ద నిశ్శబ్ద ఆరోగ్యసమస్య అని చాల మందికి తమకి బీపీ ఉన్నట్లు కూడ తెలియదని ప్రభుత్వ సర్వజన వైద ్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆసుపత్రిలోని కమ్యూనిటి మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెల్నెస్ క్లినిక్ యందు కర్తపోటు అవగాహన మాసోత ్సవాని ్న పురస్కరించుకొని రక్తపోటు హౌస్ సర్జన్‌లచే రోగులకు హెల్త్ టానిక్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఈ ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి వ్యాయామం లేకపోవడం అనారోగ్య ఆహార అలవాట్లు రక్తపోటుకు కారణం అవుతుందన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుధాకుమారి ప్రొఫెసర్ సింధియా శుభప్రద్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. అరుణ, డా.రేణుక, అసిసె ్టంట్/డిసిహెచ్ఎస్‌లు డా.రాధ, డా.నాగరాజు, డా.ప్రవీణ, డా.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## జీవితంలో యోగా భాగం కావాలి

**: జాయింట్ కలెక్టర్ బి.నవ్య**






**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :**

మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం యోగా ంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమ యాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియం లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామం లో యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జేసీ తెలిపారు..ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.. మండల స్థాయిలో యోగా కాంపిటీషన్ కి సంబంధించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి పోటీల్లో పాల్గొనేలా అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజలందరినీ యోగ కార్యక్రమం లో భాగస్వామ్యులను చేస్తూ చైతన్య పరచాలని జేసీ పిలుపునిచ్చారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణు గోపాల్, ఎంపిడిఓ, తహసీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, బ్రహ్మ కుమారీ లు, యోగభ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు



## అప్పుల భాధతో రైతు ఆత్మహత్య..!

**క్రిష్ణగిరి,మే26,ప్రభాతవార్త :**

మండల పరిదిలోని టి.గోకులపాడు గ్రామానికి చెందిన జయమాదులు(45) వ్యవసాయంలో వస్తున్న నష్టాలు భరించలేక అప్పుల తీర్చే మార్గం కనిపించే మార్గం కనిపించక ఆది వారం రాత్రి తన ఇంట్లో పురుగులమందు త్రాగి ఆత్మహత్యకు చేసుకొని మరణించినాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు తనకున్న ఐదున్నర ఎకరముల పొలంలో వివిధ రకాల పంటలను సాగుచేసేవాడు. అదే విధంగా గ్రామంలోని మామిడితోటల ను కౌలుకు తీసుకొని వ్యాపారం చేసేవాడు.గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి.దీంతో పదిలక్షల రూపాయల అప్పు చేశాడు.ఈ సంవత్సరం కూడ తోటల్లో, పంటలలో నష్టాలు వచ్చాయి.దీంతో అప్పుతీర్చే మార్గం కనిపించక పోవడంతో జీవి తంపై విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశ్యంతో క్రిమిసంహారక మందు త్రాగినాడు.ఇంటి ముందర వాంతులు చేసుకుంటున్న విషయం గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమి త్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించినారు.అక్కడ చికిత్స పొందుచూ కోలుకోలేక మృతి చెందినాడు.భార్య జయమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ మల్లికార్జున తెలిపారు.



## పల్లిగుండ్ల రహదారి అధ్వానం

**గోనెగండ్ల,మే,26,ప్రభాతవార్త**

గోనెగండ్ల మండలంలో పిల్లిగుండ్ల, నెరుడుప్పల, ఒంటెడుదిన్నె,ఎర్రబాడు గ్రామాలకు వెళ్లే దారి గుంతలమయంగా మారిపోయింది. దీంతో వర ్షంపునీరు గుంతలలో చేరి వాహనాల రాక పోకలకు ఇబ్బందిగా మారింది.గత కొన్ని నెలలుగా రహదారి గుంతలు పడి రాళ్లు తెలి అధ్వానంగా మారి పోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. రహదారిని భాగుచేయాలని పలు మార్లు అధికారులు,నాయకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు.రహదారి మొత్తం గుంతపడి పోవడంతో ద్విచక్రవాహనాలను,ఆటోల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని దీనికి తోడు ఈ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు గోనెగండ్లకు రావాల్సి ఉండటంతో సైకిళ్లు, ద్విచక్రవాహనలు ఆటోలలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## ఉద్యోగాల.. బదిలీల జాతర..!

- దశాబ్ద కాలం .. దాటినా స్థానం వదలని అధికారులు
- అవినీతి నిందలున్న అధికారులకు గుబులు
- నేతల ఆశీస్సుల కోసం ప్రదక్షణలు



**కోడుమూరు,మే 26,ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం సాధారణ బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియను వచ్చే నెల 2వ తేదిల్లోగా బదిలీల కార్యక్రమాలను పూర్తి చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. దీంతో ఆయా ప్రభుత్వ శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తప్పని సరిగా స్థానం చేయాల్సిన పరిస్థితులు తలెత్తడంతో వారిలో వణుకుపుట్టిస్తున్నాయి. కొన్ని శాఖలల్లో ఏళ్ల తరపడి తిష్టవేసి వారు పనిచేసే స్థానాలను వదలకుండా కాపాడుకుంటున్న ఉద్యోగులంతా వారికి ఇక బదిలీ తప్పని సరి అనుకున్న వారంతా మారో మారు పైరవీలతోనో .. లేదా పలుకుబడితోనో బదిలీని నిలుపుదల చేసుకునేందుకు,మరి కొందరు వారికి నచ్చిన స్థానాల కోసం నేతల ఇళ్ల దగ్గరకు క్యూకడుతున్నట్లు సమాచారం. ఇక్కడున్న రెవెన్యూ శాఖతో పాటు, విద్యా, వైద్యం, వంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎన్, గ్రామ సచివాలయాలు,ఎపిట్రాన్స్ కో,హౌసింగ్,వ్యవసాయం,ఆర్అండ్‌బి,రిజిస్ట్రేషన్, ఐసిడిఎస్,ఎన్ఆర్‌జిఎస్,నీటిపారుదల,మండల పరిషత్ శాఖా కార్యాలయాల్లో పనిచేసే అధికారుల బదిలీల జాతర మొదలైంది. ఈ బదిలీల జాతరలో ఏ శాఖ .. అధికారి ఎక్కడకు బదిలీ అవుతారో ..? అనే విషయంపై వారికి వనుకుపుట్టిస్తున్నాయి.

**అవినీతి నిందలున్న అధికారులకు గుబులే :**

కోడుమూరు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ శాఖలో పనిచేసే అధికారి గత 15 ఏళ్లల్లో వరుసగా నాలుగు పర్యాయాలుగా పలు కారణాలతో వెళ్లడం .. మళ్లీ ఇక్కడికే రావడం ... జరుగుతూనే ఉందనే చెప్పాలి. ఇలా ఒకే స్థానం నుంచే విధులు నిర్వహించడం గమనార్హం. ఆ అధికారికి పలుమారులు అవినీతి నిందులున్నా ఆ స్థానాన్ని పదిలం చేసుకోవడం విశేషమే అని కూడా చెప్పాల్సిందే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అవినీతి నిందలున్న అధికారులతో పాటు, గత వైసీపీ ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులను తప్పని సరిగా బదిలీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఇదే శాఖల్లోనే మరో అధికారి సివిల్ సప్లయ్ శాఖలో పని చేసే అధికారి దశాబ్దకాలం దాటినా ఇదే శాఖను వదలడం లేదంటే ఆ అధికారి పరపతి ఏ స్థాయిలో ఉందనేది స్పష్టం అవుతోందని చెప్పకతప్పదు. ఈ సారి కూడా ఆ అధికారి బదిలీ అవుతారా లేదా అనే విషయంపైనే అందరూ ఆ అధికారి బదిలీపైనే దృష్టి సారించడం కొసమెరుపు. ఇదే మాదిరిగానే విఆర్వోలు ఇక్కడిక్కడే తిరుగుతూ కోడుమూరు నియోజకవర్గంను వదలడం లేదు. అదే విధంగా ఎన్ఆర్‌జిఎస్ శాఖలో ఆయా శాఖలో పనిచేసే కింది స్థాయి ఉద్యోగులంతా ఏళ్ల తరపడి ఇక్కడే పనిచేయడంపై పలు విమర్శలకు తావిస్తున్నాయి. వీరందరికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం బదిలీలను తప్పని సరిగా చేసేందుకు కసరత్తును ప్రారంభిస్తోంది.

## యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి**

యోగసనాల ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని, యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పటిష్ట ప్రణాళికలు రూపొందించుకుని ఆ మేరకు చర ్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాపరిష్కారవేదిక కార్యక్రమ అనంతరం యోగాంధ్రపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పక్కా ప్రణాలిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి యోగాపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరిని యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వారి కుటుంబసభ్యులందరు నమోదుకావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయంసహాయక సంఘాల సభ్యులు, ఉపాధిశ్రామికులు, కార్మికులు విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో ఇప్పటివరకు మాస్టర్ ట్రైనర్లు 130మందికి శిక్షణ ఇచ్చారన్నారు. వీరి ద్వారా ప్రతి మండలంలో 200మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ పొందే వ్యక్తులందరు యోగాంధ్ర యాప్‌లోరిజిస్ట్రేషన్ నమోదు కావాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఐదు పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈనెల 31న శ్రీశైలం ఆలయప్రాంగణంలో 1000మందితో యోగాసనాలు వేయించేందుకు ప్రణాళిసిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జూన్7న మహానందిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలో జూన్ 16న ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందితో యోగా కార్యక్రమాలునిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు.యోగాంధ్ర కార్యక్రమంలో చిన్నారులు, యువతను భాగస్వామ్యం చేసేందుకు యోగాకు సంబంధించి పలుపోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిర్‌డిఏ పిడి, డిప్యూటీ సిఇఓలను ఆదేశించారు. యోగ ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇప్పించేందుకు ఆయుష్మాన్‌శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



## పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**: లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడకపోతే చర్యలు తప్పవు**

**: ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు: జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా**

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త. :**

పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు.. అదే విధంగా ఏడి, సర్వే కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. కృష్ణగిరి తహసిల్దార్ లాగిన్ లో 11 రోజుల నుండి ఒక అర్జీ, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 7 రోజుల నుండి 2 అర్జీలు, మండల సర్వేయర్ లాగిన్ లో 9 రోజుల నుండి ఒక అర్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి, ఒక అర్జీ 8 రోజుల నుండి, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లాగిన్ లో 2 అర్జీలు 7 రోజుల నుండి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, సాంఘిక సంక్షేమశాఖ లాగిన్‌లో ఒక అర్జీ 7 రోజుల నుండి, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి చూడకుండా ఉన్నాయన్నారు.. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. అదేవిధంగా జూన్ 21 వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..



## రోడ్లపై మురుగునీరు ఆగడంతో రోడ్లన్ని అస్తవ్యస్తం..!

**కొత్తపల్లె, మే 26, ప్రభాతవార్త:**

వర్షం కురుస్తే చాలు గ్రామాల్లోని ప్రజలకు కష్టాలు తప్పట్లేదు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయి.గ్రామాల్లో మురుగుకాల్వలు లేకపోవడంతో రహదారులపై మురుగునీరు ఆగి ఎక్కడ చూసినా దుర్గంధంతో ఇబ్బందికరంగా మారుతున్నాయి. చిన్నపాటి వర్షానికి ఈపరిస్థితులు ఎదురైతే వర్షాకాలంలో కురిసే వర్షాలకు మండల ప్రజల కష్టాల వర్ణించలేం. గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి ఏళ్లు గడుస్తు గ్రామాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరడం లేదు. కొత్తపల్లి మండలంలోని అయా గ్రామాల్లో పూర్తిస్థాయిలో నేటికి సీసీ రోడ్లు, మురికికాల్వల నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లన్ని చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లపై వర్షం నీరు అగడంతో గ్రామాల్లో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మండలంలోని ఎం లింగాపురం గ్రామరహదారిలో నిత్యం మురుగునీరు పారుతుండడంతో మండలం నలుమూలల నుండి వేల మంది ప్రజలు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నాయి, ఏళ్ళ తరబడి ఇబ ్బందులు పడుతూన్న సమస్య తీర్చేనాధుడే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ముసలిమడుగు శివపురం గ్రామాల్లో వర్షంపడితే చాలు ప్రధాన రహదారిలో మురుగునీరు ఆగడంతో ఆ గ్రామప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సింగరాజుపల్లె గ్రామంలో సీసీ రహదారులు నిర్మాణం లేక వర ్షం పడితే రహదారులుచిత్తడి చిత్తడిగా ఉంటాయని బయటకు వెళ్లాలంటే భయం భయంగా ఉంటుందని ఆ గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గువ్వలకుంట్ల, నందికుంట, కొత్తమడుగుల, పాతమడుగుల సీసీ రహదారులు లేక ఆగ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. నిత్యం పది గ్రామాలు రాకపోకలు జరిగే కొక్కెరంచ, దుద్యాల మీదుగా ఆత్మకూరు వెళ్లె ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో చిన్నవర్షానికి నీరు ఆగి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.



## ఒరిగిన విద్యుత్ స్థంబాలు వేలాడుతున్న.. ప్రమాదం..!



**కొత్తపల్లె, మే 26, ప్రభాతవార్త:**

ఒరిగిన విద్యుత్ స్థంబాలు వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రజల భయాందోళనకు గురవుతున్నారు. ఎం లింగాపురం నుంచి పాములపాడు వెళ్లెదారిలో విద్యుత్ స్థంబాలు ఒరికి, సపోర్టు తీగలు తెగిపోయాయి. స్థంబాలు ఒరగడంతో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండడంతో అటువైపు పొలాలు వెళ్లె రైతులు, ప్రయాణిలు భయాందోళనకు గురవుతున్నారు. సంవత ్సరం క్రితం నుండి ఒరిగిన విద్యుత్ స్థంబాలు దర్శనమిస్తున్నా అధికారులుపట్టించుకోవడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్థంబాలు సరిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి -కలెక్టరు

**నంద్యాల, మే 26,ప్రభాతవార్తప్రతినిధి**

ముందస్తు నైరుతి రుతు పవనాల ప్రభావముతో అదిక వర్షాలు కురుస్తున్న నేపద్యములో అదికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదేశాలు జారీ చేశారు.సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలులో ప్రజాపరిస్కార వేదిక కార్యక్రమము అనంతరము అదిక వర్షాలు ఐగాట్ కోర్సు పూర్తిపై అదికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమవేషములోజేసి విష్ణుచరణ్, డిఅర్ఓరామునాయక్,స్పెషల్‌డిప్యుటి కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశము ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగము అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబందిత అదికారులను అదేశించారు. విద్యుత్ తీగులు జారీ పోవడము మట్టి మిద్దెలు కూలి పోవడము వల్ల ప్రాణ నష్టము సంభవించే అవకాశము ఉందని సంబందిత అదికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రత్తము చేయాలని కలెక్టరు అదేశించారు.వర్షాల వల్ల సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముదుస్తు చర్యలు తీసుకోవాలని వైద్యఅదికారులకు కలెక్టరు సూచించారు. గ్రామాల్లో చెత్తా చెదారము ఎక్కడిక్కడ సేరుకుపోయి అపరిశుబ్రంగా ఉన్నాయని పరిశుబ్రం చేసేందుకు అఓర్డిలు అర్‌డబ్యుయస్ ఎఈలు పారిశుద్య సిబ్మందితో మంగళవారము సమావేషము నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యుటి సిఈఓ డిపిఓ డియల్‌పిఓలను అదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్‌లో అందిస్తున్న వివిద కోర్సుల ద్వారా ప్రభుత్వం ఉదో యగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడము జరుగుతోందన్నారు. ఈమిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడము నైపుణాలను మెరుగుపరచడము లక్ష్యంగా రూపొందించడము జరిగిందన్నారు. ఈ యాప్‌లో చాలా రకాల కోర్సులను అందించడము జరుగుతోందని అందులో 3 తప్పని సరి కోర్సులను ప్రభుత్వ ఉగ్యోగులు ఉత్తీర్ణత సాదించాలని తద్వారా సర్టిపికెట్లు కూడా ఇవ్వడము జరుగుతుందన్నారు.



# మహానాడును విజయవంతం చేద్దాం

**వెల్దుర్తి,మే26,ప్రభాతవార్త**

కడప పట్టణంలో ఈనెల 27,28,29న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో నిర్వహిస్తున్న మహనాడు కార్యక్రమానికి వేలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేద్దామని మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.పట్టణంలోని తన స్వగృహంలో ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడారు.మహానాడు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్నారన్నారు.రాష్ట్ర అభివృద్ధి,చేయబోయే సంక్షేమపథకాలు,తీర్మానాలు తదితర వాటి గురించి ఈ కార్యక్రమంలో మేధావులు,రాష్ట్రనాయకులతో కలిసి ప్రకటిస్తారన్నారు.ఈ మహానాడు కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

**– మహానాడును జయప్రదం చేయండి : మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్...**

మహానాడు కార్యక్రమానికి వెల్దుర్తి మండలం నుంచి తెదేపా నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కడపలో ఈనెల 27 నుంచి 29వ తేదివరకు 3 రోజుల పాటు నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మనమంతా కలిసి వెళ్లి జయప్రదం చేయాలని కోరారు.మొదటి 2 రోజుల పాటు ప్రజాప్రతినిధులతో సమావేశం ఉంటుందన్నారు.చివరి రోజున భారీ బహిరంగసభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు నారాయణ,రామచంద్రనాయుడు, బజారు,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల బాలుర ఎస్సీ, బీసీ హాస్టళ్ళను పున:ప్రారంభించాలి

**– జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనే బాలురు చదువుకునేందుకు వసతి గృహాలులేకపోవడం సిగ్గుచేటు**



**కర్నూలు విద్య, మే 26, ప్రభాతవార్త:** నగరంలో చిన్నపిల్లలు చదువుకునే ఒకటి నుండి 10 వరకు ఎస్సీ, బీసీ, బాలుర వసతిగృహాలను తిరిగి ప్రారంభించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగరసమితి అధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ కర్నూలు నగరంలో చిన్నపిల్లలు చదువుకునేందుకు ఒక హాస్టల్ కూడ లేకపోవడం చాల బాధకరమైన విషయమని గతంలో బిక్యాంపు బీసీ, డిఎస్టీ, ఎస్సీ హాస్టల్స్ ఉండేవని జిల్లాలో ఉన్న సంక్షేమ అధికారులు అక్కడ రూంలు సరిగా లేని బయటరూంలు తీసుకొని మరలా వసతి గృహాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటి వరకు కనీసం ఏ రూం వెతకకుండా విద్యార్థులకు గాలికివదిలేశారని చాల మంది విద్యార్థులు వసతి గృహాలు ఉన్నాయని చెప్పి గ్రామీణ ప్రాంతాల నుండి నగరానికి వస్తున్నారని కానీ నగరంలో వసతి గృహాలు లేనందవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారు. తక్షణమే ఒకటి నుండి పదివరకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్‌గా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని సంక్షేమ భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి సి ఆశోక్, నగర నాయకులు మల్లేష్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి రోజు రావడం వలన క్రమశిక్షణ అలవడును

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిద్యాల, మే 26, ప్రభాతవార్త :** గ్రంథాలయానికి రోజు రావడం వలన క్రమశిక్షణ అలవడుతుందనీ గ్రంథాయల అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ క్రమశిక్షణ వలన విద్యార్థులు మంచి పౌరులుగా తయారు అవుతారన్నారు. సీనియర్ టీచర్ బి.మల్లేశ్వరరావు విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామరులో భాగంగా హెల్పింగ్ వర్బ్స్ (సహాయక క్రియలు) గురించి స్పోకన్ ఇంగ్లీ ్లషు కూడ నేర్పించారు. విద్యార్థులు రీడింగ్ సమయంలో " పంచతంత్రకథలలో " మిత్రలాభము " అనే కథను విద్యార్థుల చేత చదివించి విద్యార్థులకు అందులో ఉన్న భావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, క్రికెట్, స్కిప్పింగ్ మొదలైన ఆటలు అడుకున్నారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాలలో సీట్లు భర్తీ

**వెల్దుర్తి,మే26,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణసమీపంలోని కెజిబివి పాఠశాలలో సీట్లు భర్తీ అయినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ షాకీరాబేగం అన్నారు.ఈ సందర్బంగా ఆమె సోమవారం మాట్లాడుతూ 6వ తరగతికి 40 సీట్లు విజయవాడ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన వివరాలతో భర్తీ అయ్యాయన్నారు.ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలోగల 40 సీట్లకు గాను 29 మంది మొదటి విడత ద్వారా భర్ ీ చేశామన్నారు.ఇక మిగిలిన 11 సీట్లు రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు భర్ ీ చేస్తామన్నారు.కెజిబివిలో అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారికే విజయవాడ కేంద్రంలో సీట్లు నిర్ధారించబడతాయన్నారు.ఈ సీట్ల భర్తీ విషయంలో తాము ఏమి చేయలేమని విద్యార్థుల తల్లితండ్రులు రాజకీయనాయకులతో ఒత్తిడి తీసుకురావద్దని విజ్ఞప్తి

# దేవుని మాన్యం వేలంపాటలో గత సంవత్సరం కంటే తగ్గిన ఆదాయం



**పాములపాడు (రూరల్), మే 26, ప్రభాతవార్త:**

పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో సోమవారం జరిగిన దేవుని మాన్యం భూముల వేలంపాటలో గత సంవత ్సరం కంటే లక్షా 89 వేల రూపాయల ఆదాయం తగ్గినట్లు ఈవో వెంకటరమణ తెలిపారు. వేంపెంట గ్రామంలో దేవుని మాన్యం ఎల్లమ్మ దేవత దేవస్థాన భూమి, రామచంద్ర ఆంజనేయస్వామి దేవస్థానం భూమి, ఈశ్వరస్వామి దేవస్థానం భూమి మొత్తం 113 ఎకరాలు వేలం పాట నిర్వహించగా రూ.12,59,000లు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో 40 మంది డిపాజిట్లు చేసి వేలంపాటలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్య క్రమంలో ఇన్‌స్పెక్టర్ వంశీ కృష్ణ, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# కామాంధుడిని ఉరితీయాలి

**– విద్యార్థి సంఘ నాయకులు**



**చాగలమర్రి, మే 2, ప్రభాతవార్త**

నాలుగు సంవత్సరాల వయసుగల చిన్నారిపై అతికిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన కామాంధుడు రహంతుల్లాను తక్షణమే ఉరితీయాలని ప్రగతిశీల విద్యార్థి యువజనసమాఖ్య, తెలుగు రాష్ట్ర విద్యార్థి సమాఖ్య నాయకులు ఓబులేసు, జయరాజు, బయన్నలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చాగలమర్రిలోని విద్యార్థి యువజనసంఘాల కార్యాలయం ఎదుట సమావేశం ఏర్పాటుచేసి విలేకరులతో మాట్లాడారు. కడపజిల్లా మైలవరం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో పెళ్లినిమిత్తం తమ తల్లిదం డ్రులతో పాటు వెళ్లిన చిన్నారిపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనను తమ సంఘాల ఆధ్వర్యంలో ఖండిస్తున్నామన్నారు. ఎస్‌సిఎస్‌టి కమీషన్, మహిళా కమిషన్ చర్యలు తీసుకుని ఇంతటి దారుణానికి తెగబడ్డ క్రూరుడిని శిక్షించాలని డిమాండు చేశారు. రక్షణ చర్యలలో భాగంగా ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని విన్నవించారు. ఆడపిల్లల ర క్షణ కొరకు ప్రత్యేకమైన చట్టాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పెళ్లిళ్ల పేరంటాలు, ప్రత్యేక ఫంక్షన్‌లకు హాజరైనప్పుడు పిల్లల పట్ల ఏమరుపాటుగా ఉండరాదని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థి యువజన నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిని 6పడకల నుంచి 50పడకల ఆసుపత్రిని చేయాలి

**గోనెగండ్ల,మే,26,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని 6పడకల నుంచి 50పడకల ఆసుపత్రిని చేయాలని గద్వాల రవినాయుడు,జి.పరమేష్ యాదవ్,కులుమాల వె ంకటేశ్వర్‌రెడ్డి లు తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గద్వాల రవినాయుడు,జి.పరమేష్ యాదవ్,కులుమాల వె ంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం 6పడకల ఆసుపత్రి చేసిందని అన్నారు.6పడకల నుంచి మళ్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి చేసి ప్రజలకు అందించే అరోగ్య సేవలను ప్రారంభించాలని కోరారు.అలాగే ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందించాలని కోరారు.అలాగే ఒక గైనిక్ డాక్టర్,ఆరోగ్య మిత్ర సేవలు,ఎక్సరే విభాగాన్ని ప్రారంభించాలని తెలిపారు.ఆసుపత్రి స్టాఫ్‌ని పెంచాలని కోరారు.మొదలగు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిచాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,రామాంజినేయులు,సైకిల్ శ్రీను,టైలర్ రంగ తదితరలు పాల్గొన్నారు.




# ఎల్‌ఐసికి గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో స్థానం



**ఆళ్లగడ్డ, మే 26, ప్రభాతవార్త:** భారతీయ జీవిత భీమా సంస్థ గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం హర్షణియమని ఆళ్లగడ్డ ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ బివిఎస్ఎల్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డలోని ఎల్ఐసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది జనవరి 20 సెంట్రల్ అఫీస్ పిలుపుమేరకు ఒకేరోజు సంస్థలో పనిచేసే ఏజెంట్లు అందరు కలిసి 5,88,107 పాలసీలను సేకరించి గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే మళ్లీ వచ్చే బిగ్ బిలియన్ డే రోజున ఒకేరోజు 10 లక్షల పాలసీల సేకరణ లక్ష్యంగా మరోమారు రికార్డును బద్దలు కొట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో బ్రాంచి పరిపాలన అధికారులు సుబ్బారెడ్డి, మురళీదర్‌రావు, వికాస అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు విరాళం



**నంద్యాల టెక్కె, 26 మే, ప్రభాతవార్త:**

నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు నంద్యాల లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి లక్ష రూపాయాల విరాళాన్ని ప్రకటించారు. సుదర్శనం శెట్టి మనువడు మిథున్ శ్రీ వాత్సవ్, సింధూషల వివాహం సందర్భంగా సేవా కార్యక్రమాల కోసం లక్ష రూపాయల చెక్కును క్లబ్ సీనియరు నాయకులు డాక్టర్ గెలివి సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్‌లకు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ 1970 సంవత్సరంలో నంద్యాలలో లయన్స్‌క్లబ్ ప్రారంభించినప్పుడు సభ్యుడిగా చేరిన ఆత్మకూరు సుదర్శనం శెట్టి 55సంవత్సరాలుగా సభ్యునిగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలకు సహకారం అందించారని, తన మనువడి వివాహం సందర్భంగా ఆయన చూపిన సేవా దృక్పథం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం క్లబ్ తరుపున సుదర్శనం శెట్టిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శిరిగిరి రమేష్, మామిళ్ల నాగరాజు, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు గుప్తా, వంకదారి గోపాలకృష్ణమూర్తి, సుదర్శనం శెట్టి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తిలో యోగ శిక్షణ తరగతులు

**వెల్దుర్తి,మే26,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఇండియన్ పెట్రోల్‌బంక్ ప్రక్కన గల షెడ్డులో ఈనెల 27న మంగళవారం యోగాంధ్ర సంబంధించి శిక్షణ తరగతులు శిక్షకులతో నిర్వహిస్తున్నామని వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు.ఈ సందర్బంగా సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాలకు కలిపి వెల్దుర్తిలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు.ఒ క్కో సచివాలయం నుంచి 9 మంది చొప్పున 162 ్టు ఈ శిక్షణకు తప్పనిసరిగా రావాలన్నారు.వారిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్,మహిళపోలీస్,డిజిటల్‌అసిస్టెంట్,సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్,ఏఎన్ఎం,విఓఏ,ఫీల్డుఅసిస్టెంట్,మేటి,అంగన్‌వాడీవర్కర్ వీరంతా ట్రైనర్స్‌గా ఉంటారన్నారు.

# సుంకేసుల ప్రాజెక్టు గేటు ఎత్తివేత.

**: ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుకు భారీ వరద**

**గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల**

**కర్నూలు, మే 26, ప్రభాత వార్త :** కర్ణాటక . ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రా నదికి భారీగా వరద నీరు చేరుతుంది. హగరి, వేదవతి నదుల మీదుగా వర్షపు నీరు కర్నూలు జిల్లాలోని సుంకేసుల రిజర్వాయర్ చేరుకోవటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. అంతేగాక మరింతగా ఎగువ నుంచి నీటి వరద వస్తుంది. దీంతో సుంకేసుల ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తి నీటిని శ్రీశైలం జలాశయానికి వదిలేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1.20 టీఎంసీలు కాగా... ఎగువ నుంచి 13,236 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది . దీంతో మూడు గేట్ల ను ఎత్తి 13,236 నీటిని దిగువకు వదిలివేస్తున్నారు. అదే క్రమంలో కేసీ కెనాల్ కు 159 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ సీజన్లో మే నెల మూడో వారం నాటికే ప్రాజెక్టు కు ఎగువ నుంచి వరద నీరు రావటం విశేషం. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టనికి చేరుకోవటం గమనార్హం. మూడు గేట్లు ఎత్తి నీటిని శ్రీశైలం జలాశయానికి వదిలివేయటం మొట్టమొదటిసారి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి 10 రోజుల ముందే కేసీ కెనాల్కు నీటిని విడుదల చేయడం పట్ల రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్నారు.



# రైతులకు సబ్సిడీపై అన్నిరకాల విత్తనాలు అందజేయాలి




**కల్లూరు, మే 26, ప్రభాతవార్త**

సబ్సిడీపై రైతులకు అవసరమైన అన్నిరకాల విత్తనాలు అందజేయాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండు చేస్తున్నారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తుండటంతో రైతులు పొలాలు సాగుచేసుకుంటున్నారని, నేటివరకు ప్రభుత్వం ఒక విత్తనం కూడ ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని కోరుతూ ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం చేతులేత్తెసిందన్నారు. ఇంతవరకు విత్తనసేకరణ చర్యలు లేవన్నారు. గ్రేడింగ్ ఊసేలేదన్నారు. రైతులు విత్తనాల కొరకు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. దుక్కులు దున్నుకున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. వ్యవసాయ అధికారులు అడిగితే గత ఏడాది ఇతర కంపెనీకి ఇవ్వాల్సిన రూ.500కోట్లు బకాయి డబ్బులు చెల్లించనందున విత్తనాలు సరఫరా చేసే కంపెనీలు, ఏజెంట్లు సరఫరా చేయడం లేదన్నారు. దీని వల్ల రైతులు బయట మార్కెట్‌లో అధికధరలకు విత్తనాలు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది జిల్లాలో వేరుశనగ, కంది విస్తారంగా సాగుచేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. అయితే ప్రభుత్వం నేటివరకు విత్తనాలు కొనుగోలు చేయలేదంటే ప్రభుత్వ పరిస్థితి ఎలా ఉందో స్పష్టమవుతున్నదన్నారు. రైతులను అన్నిరకాలుగా ఆదుకుంటామని రైతులకు న్యాయం చేస్తామనిచెప్పి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పినటువంటి వారు పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయలేదన్నారు. పొగాకు పంట పండించిన రైతులు పొగాకు అమ్ముకోలేక అప్పులపాలై దిగాలుగా కూర్చున్నారన్నారు. వ్యవసాయశాఖమంత్రి అచ్చెంనాయుడు పొగాకు కంపెనీలతో మాట్లాడి తక్షణమే కొనుగోలు చేయాలని హుకుం జారీచేసినా ఎవ్వరు మంత్రి మాట లెక్కపెట్టలేదన్నారు. తక్షణమే కొనుగోలు చేసి పొగాకు రైతులను ఆదుకోవాని డిమాండు చేశారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని, పంటరుణాలు ఇవ్వాలని డిమాండు చేశారు. స్కేల్ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటరుణాలు పెంచి తక్షణమే రుణాలు ఇచ్చే ప్రక్రియను చేపట్టాలన్నారు బయటమార్కెట్‌లోకి నాసిరకం విత్తనాలు వస్తున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో వ్యవసాయఅధికారులు, పోలీసులు, రెవెన్యూ వారు చర్యలు తీసుకోవడం లేదన్నారు. విత్తనాలు కొని రైతులు గతంలో నష్టపోయారన్నారు. నాణ్యతలేని విత్తన వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. ప్రక్కనే ఉన్న కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి, ఇతర కేంద్రాల నుంచి నాణ్యత లేని కాలం చెల్లిన విత్తనాలను వ్యాపారం చేసే వారిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇంతవరకు రైతులకు విత్తనాలు ఇవ్వకుండ జాప్యం చేయడం వల్ల వ్యవసాయం కుంటుపడుతుందన్నారు. రైతులు పదేపదే సచివాలయాల్లోను రైతుభరోసా కేంద్రంలోను ఇతర చోట్ల విత్తనాల కోసం తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు రైతులకు గట్టిగా హామీ ఇవ్వడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి 90శాతం సబ్సిడీపై అన్ని రకాల విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని జగన్నాథం డిమాండుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సోమన్న, సిపిఐ నగరనాయకులు, రైతుసంఘం నాయకులు రబియామాధవి, డప్పురామాంజిగౌడ్, బాబయ్య, ప్రసాదు, అశోక్, బాబురావు, మల్లికార్జున, బాష, బీముడు, పార్వతమ్మ, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తీస్కోన్న అనుమతులు రద్దు చేయాలి



**ఎమ్మిగనూరు. మే 26 ప్రభాత వార్త :**

ఎమ్మిగనూరు పట్టణంలోని హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి మీదుగా 30 అడుగుల రోడ్డును వేయుటకు మున్సిపల్ కౌన్సిల్లో 03నెల31వ తేదీన 53వ అంశంగా ఆమోదం పొందిన 485 నెంబర్ కలిగిన తీర్మానాన్ని రద్దుచేయాలని హిందూ రుద్ర స్మశాన పరిరక్షణ నిర్వహకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఈ తీర్మానం పేరు చెప్పి తన సొంత ప్లాట్ స్థలానికి రస్తా పేరుతో స్మశాన వాటిక సరిహద్దురాలను తొలగించి గ్రావెల్ వేయించి స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వెంకటాపురం కాలినికి చెందిన గోవర్ధన్ రెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని అక్రమంగా వేసుకోటున స్థల్లాలో అధికారులు పర్యవేక్షంచి వాటిని రద్దు చేసి స్మశాన వాటిక స్థలని కాపాడాలని హిందూ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు బతకన్న, తీలి నారాయణ, బుడగ జంగాల పెద్దయ్య,కుమ్మరి వెంకటేష్, నాగరాజ్ యాదవ్, సిరాలదొడ్డి రవి, యాపిలయ్య,రాఘవేంద్ర, యల్లప్ప,నారాయణ, నాగముని తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మున్సిపల్ కార్యాలయం. తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది.

# టీడీపీ మండల కన్వీనర్ రేసులో గజ్జహళ్లి ముల్ల నబీరసూల్

**హోళగుంద మే 26 ప్రభాత వార్త :** హోళగుంద మండల టిడిపి మండల కన్వీనర్ రేసులో గజ్జహళ్లి ముల్ల నబీరసూల్ ముందంజలో ఉన్నారని మండల ప్రజలు కోరుతున్నారు ఈ సందర్భంగా మండల ప్రజలు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ తన సహాయ శక్తుల తో పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి ముల్ల నబీరసూల్ ను మండల కన్వీనర్ గా పార్టీ అధిష్టానం గుర్తించలని మండలప్రజలు కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమంలో తనదైన సైన్యంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయడమైనదన్నారు. టీడీపీ పార్టీలో ఆలూరు నియోజకవర్గం టిడిపి మైనార్టీ కార్యదర్శిగా, బూత్ కమిటి మెంబర్ గా పని చేసిన అనుభవం ఉన్నదని గజ్జహళ్లి గ్రామంలో మాత్రమే దాదాపుగా 700 పైగా టిడిపి సభ్యత్వాలు చేయించిన ఏకైక వ్యక్తి, మండలంలో పార్టీ కార్యక్రమాలలో మాట్లాడడం లో మంచి వాకచతుర్యం అందరిని కలుపుకు పోయే గుణం కలవాడు. పార్టీ నాయకులతో మంచి సత్సంబంధాలు ఉన్నవాడనీ అధిష్టానం ముల్ల నబీరసూల్ మంచితనాన్ని గుర్తించి మండల కన్వీనర్ గా నియమిస్తారని కోరుతున్నట్లు మండల ప్రజలు తెలిపారు.



# భగవంతుని అశీర్వాదముతో పేద వారికి సేవాకార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తాం



**నంద్యాల, మే 26,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని భగవంతుడు మరియు ప్రజల అశీర్వాదములో సేవాకార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తామని మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. శిల్పా సేవా సమితి తరుపున సోమవారము 180మంది మహిళలకు శిల్పా మహిళా సహకార్ తరుపున రూ 26,20000 వేల చెక్కులను అందించారు. ఈసందర్భముగా మాజీ యంయల్ఎ శిల్పా రవిమాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్విరామముగా చేపడుతున్నామని అందుకు భగవంతుని ప్రజల అశీర్వాదాలు తమపై ఉన్నాయన్నారు. పేదింటి మహిళలకు ఉపాది కల్పించేందుకు స్కిల్‌డెవలప్‌మెంటు కార్యక్రమాలను చేపడుతూ నేటికి 8వేల మంది మహిళలకు ఉచితంగా వివిద ఉపాది రంగాల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రంలో నిర్వహిస్తున్న కో పరేటివ్ బ్యాంకులలో నూటికి నూరుశాతము రుణాలు రికవరీ చేసిన ఏకైక సంస్థగా గుర్తింపు కలిగినదని అందుకు శిల్పామహిళా సహకార బ్యాంకు సిబ్బంది కృషి లబ్దిదారులైన మహిళల క్రమశిక్షణ నిబద్ధత మాత్రమేనన్నారు. భవిషత్తులో పేద మహిళలను మరింత అబివృద్దిలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని అందుకు వారి సలహాలను అబిప్రాయాలను స్వీకరించడము జరుగుతుందని తెలిపారు. రుణాలు పొందిన లబ్దిదారులైన మహిళలు సకాలంలో తిరిగి చెల్లించి తోటి మహిళలకు సహకరించాలని తద్వారా మరింత పురోగతి సాదించడము జరుగుతుందని సూచించారు.సేవాకార్యక్రమాలను నిర్వహించడము వల్ల తమకు సంతృప్తి కలుగుతుందని కాబట్టి ఓడినా, గెలిచినా శిల్పా సేవాసమితి ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను నిరంతరము కొనసాగిస్తున్నామన్నారు. భవిషత్తులో మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిపి శెట్టి ప్రబాకరుకౌన్సిలర్ చంద్రశేఖరు, బాభాష, వైసిపి నాయకడు శ్రీరాములు, శివ, నాగిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళులు

**మంత్రాలయం,మే 26,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బావిగడ్డ రవి అనారోగ్య ంతో మృతిచెందాడు.సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరులు నాయకులు రఘునాథ్‌రెడ్డి సోమవారం మృతిచెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు.కార్యకర్త మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు.కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.వీరివెంట టిడిపి నాయకులు రాఘన్న తదితరులు ఉన్నారు.



# విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**కల్లూరు, మే 26, ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణనుఆపడంతో పాటు తొలగించిన 45మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాల, విశాఖ ఉక్కు సొంతగనులు ఏర్పాటుచేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 20నుంచి సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతుగా కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మిక ప్రజాసంఘాల ధర్నా ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిఐటియు నగర కార్యదర్శి సాయిబాబా అధ్యక్షన సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ లు మాట్లాడుతూ 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు ఆంధ్రులకే హక్కు అనే ఉద్యమంతో ఏర్పాటైనటువంటి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయరాదని ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండుచేశారు. కేంద్రప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి అనేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రూ.1100కోట్ల రూపాయల నిధులు మంజూరుచేసి విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధి కొరకు కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ జీతాలకొరకు వినియోగించరాదనే అంక్షలు విధించడం ఎంతో దుర్మార్గమైన చర్య అని వారు అభిప్రాయపడ్డారు. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత పట్టించుకోలేదన్నారు. కొత్తస్టీల్‌ఫ్యాక్టరీకి సొంతగనుల కోసం కేంద్రప్రభుత్వంను కోరడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విశాఖకు సొంతగనులను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటిఇయుసి జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు భాస్కర్‌లు మాట్లాడుతూ విశాఖ ఉకు క్క కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాల్సిన 8నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని, తొలగించిన కారి ్మకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుతా ్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లాసహాయకార్యదర్శి దంబోలశ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు నల్లన, రాము, నాగరాజు, అబ్బాసు, జయరామిరెడ్డి, కుమార్, సిఐటియు నాయకులు విజయ్, రాముడు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు అలివేలమ్మ, ఐఎఫ్‌టియు నాయకులు రవి,సురేష్‌నాయక్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు

### –ఎపి ఫుడ్ కార్పొరేషన్ జనరల్‌మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నరహరివిశ్వనాథరెడ్డి



**నంద్యాల, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్రప్రభుత్వం ద్వారా నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి సహకారంతో సెంట్రల్‌ఫుడ్ కార్పొరేషన్ నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని సెంట్రల్‌ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరివిశ్వనాథరెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలోని కేంద్రఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎపి ఫుడ్‌కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయకుమార్‌యాదవ్‌ను నరహరివిశ్వనాథరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరహరివిశ్వనాథరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్రఫుడ్ కార్పొరేషన్‌కు అన్ని సహాయసహకారాలు అందించేందుకు ఎంపి డా.బైరెడ్డిశబరి ద్వారా కృషి చేస్తానన్నారు. రాష్ట్రం నుంచి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టరుగా తనకు అవకాశం కల్పించిన బైరెడ్డిశబరి, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డిరాజశేఖరరెడ్డిలకు నరహరివిశ్వనాథరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నాణ్యమైన విత్తనాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలి

### – సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకుల డిమాండ్




**దేవనకొండ, మే26, ప్రభాతవార్త;** నాణ్యమైన విత్తనాలను, ఎరువులను 90 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయాలని ఏపీ రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కందప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావులు డిమండ్ చేశారు. సోమవారం సీపీఐ, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో దేవనకొండలోని వ్యవసాయ కార్యాలయాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు విత్తనాలు, ఎరువులు రైతులకు పంపిణీ కోసం సిద్ధం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరుమును పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి సాయం రూ.20 వేలను రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, శేఖర్, కృష్ణ, రఫీ, హనుమప్ప, దుబ్బన్న, రవి, నల్లారెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేద్దాం..

### – టీడీపీ నాయకుల పిలుపు

**దేవనకొండ, మే26, ప్రభాతవార్త;** కడపలో ఈనెల 27, 28, 29వ తేదీల్లో జరిగే టీడీపీ పార్టీ మహానాడును విజయవంతం చేద్దామని మండల టీడీపీ నాయకులు ఈదులదేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, వెలమకూరు సర్పంచ్ భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ లక్ష్మీరంగా కళ్యాణ మండప ఆవరణలో టీడీపీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ నాయకత్వంలో మండలం నుంచి టీడీపీ శ్రేణుల అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటస్వామిగౌడ్, రాజాసాబ్, మస్తాన్, పెద్దయ్య, మజీద్, బాలరంగడు, కాశీం, రామాంజనేయులు, తెర్నేకల్ చిన్నరాముడు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరిచిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు. జి.రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిలా్ల వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ ఓపెన్ అయిన 48దరఖాస్తులను పరిశీలించి జాగ్రత్తగా నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 1374 ఫిర్యాదులకు సంబంధించిన ఆడిట్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయసేకరణకు సంబంధించి ఇంకా 42.83శాతం పెండింగ్‌లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్‌డిఓలను ఆదేశించారు. గ్రామవార్డు సచివాలయ సర్వేలలో బాగంగా మన మిత్ర క్యాంపెయిన్‌కు సంబంధించి ఇంకా 12,724పెండింగ్‌లో ఉందని, సిటిజన్ ఈకెవైసి 2,23,024మందికి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విత్‌అవుట్ ఆధార్ 6,554, హౌసింగ్ ఇమేజ్ జియో కో ఆర్డినేట్‌కు సంబంధించి 622పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలకు సంబంధించి పాణ్యం మండలానికి చెందిన మేకలఅడవిరాముడు చెంచుకాలనీలో చెంచులకు ప్రభుత్వం



సామాజిక హక్కుల క్రింద ఒక్కొక్కరికి 3.50ఎకరాల చొప్పున 14ఎకరాలు అందజేసిందని, వర్షాల వల్ల గ్రామంలో ఉండే కాలువతెగి పంటపొలాల్లోకి వర్షపునీరు వస్తున్నదని కాలువ మరమ్మత్తులు చేయాలని కలెక్టరుకు దరఖాస్తు సమర్పించుకున్నారు. బండిఆత్మకూరు మండలం పారుమంచాల గ్రామానికి చెందిన గ్రామస్తులు కాలనీలో 25మంది నివాసముంటున్నామని, వీధీదీపాలు ఏర్పాటుచేయాలని కలెక్టరుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో 264 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# మహానాడు జరుపుకుంటే వైసీపీ నాయకులకు ఉలుకేందుకు

**– టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, మే 26, ప్రభాతవార్తః**

తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కీ.శే.నందమూరి తారకరామారావు జన్మదినం (మే 28)ని పురస్కరించుకొని పార్టీ వార్షిక కార్యచరణ ప్రణాళికను తయారుచేసుకునే నిమిత్తం మే 27,28, 29 తేదిల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకను రాష్ట్రంలో ఏదోఒక ప్రాంతంలో నిర్వహించుకోవడం గత 40 సంవత్సరాలుగా అనవాయితీగా కొనసాగుతుంది. ఈసంవత్సరం మహానాడు వేడుకను కడప జిల్లాలో నిర్వహించుకోవడం జరుగుతుందని అయితే కొంతమంది వైసీపీ కుహన నాయకులు మహానాడు వేడుకలపై జిల్లా కలెక్టర్‌కు ఫిరా్యదు చేయడాన్ని జిల్లా్ల టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి తప్పుపట్టారు. కడప జిల్లా కూడ ఆంధ్రప్రదేశ్‌లో ఉందనే విషయం వైసీపీ వారు గుర్తించుకోవాలన్నారు. వారనుకున్నట్లు ఏ రాజకీయ దురుద్దేశాలు ఇందులో లేవన్నారు. తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో విజయం సాధించినందున ఆ ప్రాంతానికి సంబంధించిన టిడిపి నాయకులు, కార్యర్తలు అభిష్టమేరకే కడప జిల్లాలో కడప మహానాడు జరుగుతుందని పునరుద్ఘాటించారు. ఈసందర్భంగా పార్టీ జీవిత కాల సభ్యత్వం (లక్షరూపాయలు) తీసుకున్న తెలుగుదేశం పార్టీ 24 మంది నాయకులకు సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి శాశ్వత సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో ధరూర్‌జేమ్స్, చంద్రశేఖర్, హనుమంతరావు చౌదరి, ఎల్వి ప్రసాద్, మందా, అఖీల్, పేరపోగు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహానాడు సభాప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి బిసి.జనార్ధనరెడ్డి



**నంద్యాల, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి**

కడప మహానాడు సభా ప్రాంగణాన్ని సోమవారం రాష్ట్ర రోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి పరిశీలించారు. మంత్రులు గొట్టిపాటిరవి, శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రి బిసి సభాప్రాంగణాన్ని పరిశీలించారు.

## ఎడతెరిపిలేని వర్షం



**రుద్రవరం, మే 26, ప్రభాతవార్త**

మండలపరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఎడతెరిపిలేకుండ వర్షం కురవడం వల్ల ప్రజాజీవనానికి ఇబ్బంది ఏర్పడింది. ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సోమవారం రుద్రవరం సంతకు ప్రజలు సంత చేసుకోవడానికి రాలేకపోయారు. రైతులు సాగుచేసిన పంటలు కోతదశకు వచ్చాయి. ఎడతెరిపిలేని వర్షంతో మినుము, మొక్కజొన్న పంటలు తడిశాయి. వర్షంతో మూగజీవాలు మేత మేయడానికి ఇబ్బందికరంగా మారింది.

## ఎల్లెల్సీ కాలువలో అందమైన పూల తీగలు



**గోనెగండ్ల, మే, 26, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని మోడల్ స్కూల్ దగ్గర ఉన్న ఎల్లెల్సీ కాలువలో అందమైన నీలిరంగు పూల తీగలు మొలకెత్తాయి. దీంతో కాలువ నీలిరంగు పూల దారిలా కనిపిస్తుంది. గత నెల 15వ తేదిన ఎల్లెల్సీ కాలువకు తుంగభద్ర డ్యాం నుంచి నీటి సరఫరా నిలిచి పోయింది. అయితే అరకొరగా అగిన నీరు, కురిసిన వర్షం నీటికి కాలువలో నిలిచి ఉన్న చెత్తచెదారం పై నీలిరంగు పూల తీగలు పెరిగాయి. ఈ నీలి రంగు పూల తీగలు చూపరులను ఎంతో ఆకట్టుకుంటుంది.

## భారీ వర్షాలున్నాయ్.. జాగ్రత్త..!

**: అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి..**

**: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందర్భంగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిధిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. అలాగే నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాగులు, ఏరులు దాటరాదని కలెక్టర్ సూచించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.: సబ్ కలెక్టర్

**ఆదోని,మే 26 ప్రభాతవార్త :**

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. హోళగుంద మండల కేంద్రానికి చెందిన మారెమ్మ సంబంధించి నా భర్త ముకప్ప 2023వ సంవత్సరంలో మరణించారని. నాకు ఇప్పటి వరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, దయతో విచారణ చేసి వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు.ఆదోని మండలం విజయనగర్ కాలనీకి చెందిన మత్స్యకారులు మా యెక్క కాలనీ సమీపంలో 6.88 ఎకరాల విస్తీర్ణంలో నీటి కుంటలు కలవు సదరు నీటి కుంటల యందు చేపల పెంపకం కొరకు అనుమతి మంజూరు చేయాలని కాలానికి చెందిన ప్రకాష్, శేఖర్, హుసేని,



వీరేష్ అర్జీ సమర్పించుకున్నారు. ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షాకాలం సమయంలో ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన తిమ్మప్ప అర్జీ సమర్పించుకున్నారు. ఆదోని మండల కేంద్రానికి చెందిన ఈరన్నకు సంబంధించి కల్లుబావి గ్రామంలో సర్వే నంబర్ 185 నందు 0.51 సెట్ల భూమి ఉన్నది ఆన్లైన్ నందు తప్పుగా చూపిస్తుంది. దయతో విచారణ చేసి నా యొక్క భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు... ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి వసుంధర , డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ వేణు సూర్య, డిఎల్డిఓ రమణ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ చేతన్ ప్రియ, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహశీల్దారు వలి భాష, గుండాల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోపు సమస్యలు పరిష్కరించాలి

**– ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 ఆర్జీలు**

**– నగర కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, మే 26, ప్రభాతవార్తః**

ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి ఆర్జీదారుల మెప్పుపొందేవిధంగా అధికారులు పనిచేయాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు చట్టపరిధిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 21 ఆర్జీలు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీఫ్‌కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషాసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, టీడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొనా న్నరు.

## శెట్టివీడు సర్పంచ్ భర్త అనారోగ్యంతో మృతి

**– సంతాపం తెలిపిన మాజీ ఎంఎల్‌ఏ గంగుల**

**చాగలమర్రి, మే 26, ప్రభాతవార్త**

మండలంలోని శెట్టివీడు వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి భర్త పుల్లయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకుని పుల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య సర్పంచ్ లక్ష్మీదేవిని ఓదార్చి అధైర్యపడవద్దని ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పుల్లయ్య కుటుంబీకులు తమ కుటుంబానికి అందించిన సేవలు మరువలేమని గంగులబ్రిజేంద్రారెడ్డి అన్నారు. కుటుంబానికి ఏసమస్య వచ్చినా అది తమ సమస్యగా భావిస్తాన్నారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్రసేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకరటమణ, కడ్డీలరమణారెడ్డి, మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్



**కర్నూలు హాస్పిటల్, మే 26, ప్రభాతవార్తః**

జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను అదేశించారు. జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన అడిటోరియంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అవిష్కరించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి ముక్తభారత్ అభియాన్ కార్య క్రమం జూన్ 2న ప్రారంభం అవుతుందన్నారు. టిబి ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టిబి స్క్రీనింగ్‌లో భాగంగా జిల్లాలోని హైరిస్క్ ప్రజలను గుర్తించి వీరందరికి వ్యాధి లక్షణాలు వుంటే ఎన్ఏఎటి టెస్టుచేయడం లేకుంటే ఎక్సరే టెస్టుచేయడం జరుగుతుందని క్షయ వ్యాధి బయటపడినచో చికిత్సను ప్రారంభించడం జరుగుతుందన్నారు. హైరిస్క్ పాపులేషన్‌ను 7 భాగాలుగా విభజించడం జరిగిందని, 60 సంవత్సరాలకు పైన వ్యక్తులు మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్ గతంలో ఐదు సంవత్సరాలకు ముందు టిబి చికిత్సను తీసుకున్నవారు, పొగ తాగువారు, మద్యం సేవించువారు, గనుల్లో పనిచేయువారు. కారాగారాలోల ఉన్నవారు నిరాశ్రయులు, అనాధశరణాలల్లో ఉన్నవారు ఇలాంటి చోట ఉన్న వారికి ఈకార్య క్రమంలో భాగంగా టిబి వ్యాధికి సంబంధించి పది లక్షణాలు పరిక్షించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ మిత్ర జన్‌భగిందరిలలో టిబి వ్యాధి గ్రస్తులకు పోషకాహారాన్ని అందించడానికి దాతలు అందరు జిల్లా మరియు మండల అధికారులను, పారిశ్రామికవేత్తలను, ఎన్‌జిఓలను, కార్పొరేట్ సంఘాలను ఎన్నికైన నాయకులు, సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదుచేసుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియ టిబి అధికారి డా.ఎల్ భాస్కర్, జిల్లా ఐద్యశాఖ అధికారి డా.శాంతికళ, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డిఎస్ఎంఓ డా.జి మల్లిఖార్జునరెడ్డి, జిల్లా టిబి సహాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

**: ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ సూచన**

**ఆదోని మే 26 ప్రభాతవార్త :**

ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని, తక్కువ మట్టికొలతల ప్రాంతాల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. డివిజన్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని, అవసరమైన సహాయ చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో, చెట్ల కింద, విద్యుత్ పోల్స్, టవర్స్, మట్టి మిద్దెల కింద ఉండకుండా సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వంటి ప్రమాదాలు సంభవించవచ్చునని, సంబంధిత అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేకంగా డివిజన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 8333989012 నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు.

## ఆత్మకూరుకర్నూలు రోడ్డుపై వందల ఏళ్ల వృక్షాల నరికి వేత

**: ప్రకృతిని ముందుగానే కాపాడే అవకాశాన్ని చేజార్చుకున్నాం**




**ఆత్మకూరు మే 26, ప్రభాతవార్త :**

ఆత్మకూరు నుంచి కర్నూల్ వెళ్లే 340సి రహదారికి ఇరువైపులా 200 సంవత్సరాల నాటి మహా వృక్షాలు బ్రిటిష్ పాలన కాలంలో, 1875లో నాటిన జీవనధారలు ఇటీవల రోడ్ వెడల్పు పనుల పేరుతో నరికి వేయబడ్డాయి. ప్రతిసారి వృక్ష క్షయాన్ని చూసి వేదన చెందే ప్రజలు ఈసారి మిగిలిన చెట్లను సేవ్ చేయాలనుకున్నారు. కానీ స్థానిక అటవీ శాఖ కూడా ఏమీ చేయలేక, ఈ ప్రకృతి ఆస్తి కన్నీటిలో మునిగిపోయింది. జాతీయ స్థాయిలో అడవుల అభివృద్ధి




కోసం భారీ నిధులు విడుదలవుతున్నా, వాటి వినియోగంపై స్పష్టత లేకుండా పోయింది. చెక్ డ్యాంలు, అడవి రోడ్లు, సాసర్ పాండ్లు వంటి మోలిక వేదికలతో లెక్కలు చూపిస్తూనే, అసలైన ప్రకృతి సంపద అయిన వృక్షాలను కాపాడటంలో మిగిలిపోయింది. ఒక చెట్టు 200 ఏళ్ల పెరుగుదల సాధించాలంటే, దాదాపు మరో రెండువందల సంవత్సరాలు పడుతుంది. అయితే, ఈ వృక్షాలను ముందుగానే గుర్తించి, ఆధునిక సాంకేతికతతో సురక్షితంగా తరలించడమయితే సాధ్యమే. దీనికి ఉదాహరణగా, గార్గేయ పురం సమీపంలో ఉన్న ఓ మహావృక్షాన్ని లిఫ్టింగ్ పద్ధతిలో మారుస్తూ వైఎస్ఆర్ స్మృతి వనంలో విజయవంతంగా నాటి, జీవితం అందించి ప్రకృతి ప్రేమికులను ఆశ్చర్యపరిచారు. ఈ నేపథ్యంలో, అలాంటి సాంకేతికతను ఉపయోగించి మిగిలిన వృక్షాలను కూడా రక్షించే కార్యాచరణ తీసుకునుంటే, మన వనవాస పురాణాలను ముందుకు తీసుకెళ్ళే గొప్ప అవకాశం లభించేది. ప్రకృతిని రక్షించడం మన బాధ్యత. వృక్షాలను నరికి వేయకుండా, భవిష్యత్తు తరాలకు ఈ ప్రకృతి వరం అందించడమే నిజమైన అభివృద్ధి. ఇప్పుడు అయినా మేల్కొని, మిగిలిన వృక్ష సంపదను కాపాడేందుకు ప్రయత్నించాలి.

